# ముగిసిన మదన్‌లాల్ ప్రచారం




ప్రచారంలో ప్రసంగిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ (ఫైల్), గ్రామస్తులతో కలిసి నృత్యం చేస్తున్న మదన్‌లాల్ (ఫైల్)

◆ **గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులకు ఘనస్వాగతం పలికిన ప్రజలు**

కారేపల్లి, నవంబర్ 28 : ఎన్నికల ప్రచారం మంగళవారం సాయంత్రంతో ముగిసింది. మండలంలోని 41గ్రామపంచాయతీల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ వెళ్లి ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఊర్లలో తిరుగుతున్నంతసేపు ప్రచార రథానికి ప్రజలు అడుగడుగునా జననీరాజనం పలికారు. బీఆర్ఎస్ మండల కమిటి ఆధ్వర్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామశాఖ, పోలింగ్ బూత్ కమిటీల ఆధ్వర్యంలో ఓటర్లను కలిసి కారు గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థించారు. మండల వ్యాప్తంగా వందల సంఖ్యలో వివిధ పార్టీలకు చెందిన కుటుంబాల వారు బీఆర్ఎస్‌లో చేరారు. మండలంలో అతిపెద్ద పార్టీగా అవతరించిన బీఆర్ఎస్ ఈసారి ఎన్నికల్లో నియోజకవర్గంలోనే కారేపల్లి మండలం నుంచి అత్యధిక మెజార్టీ ఉంటుందని నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఓటు హక్కు కల్గిన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ పాలనలో గ్రామాల్లో కన్పిస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. ప్రభుత్వ ఫలాల లబ్ధిని పొందిన ప్రతి ఒక్కరిపై బానోత్ మదన్‌లాల్‌ను గెలిపించుకోవాలని గుర్తు చేశారు.



ఇంటింటి ప్రచారంలో ప్రజా ప్రతినిధులు,నాయకులు (ఫైల్)

# హరిప్రియను గెలిపించండి

**ఊట్కూరులో కామేపల్లి బీఆర్ఎస్ నాయకుల ముమ్మర ప్రచారం**



ప్రచారం నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

కారేపల్లి, నవంబర్ 28 : బీఆర్ఎస్ పార్టీ ఇల్లెందు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్ విజయాన్ని కాంక్షిస్తూ కామేపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు ఊట్కూర్ గ్రామంలో మంగళవారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కారుగుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియా నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి పలువురు మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. గడిచిన పదేళ్లలో రాష్ట్రప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధిని గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కొనకంచి శంకర్, బట్టు శంకర్‌నాయక్, షేక్ సలీం, ఏపూరి పాపారావు, నల్లమోతు సుధాకర్, ఈసం పాపారావు, హన్మంతరావు, అంచిని నర్సింహారావు, గుడిమట్ల వెంకటేశ్వర్లు, జర్పుల భగవాన్ నాయక్, రామోజీ నాయక్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## వైరా, బస్వాపురంలో పోలీసుల కవాతు



వైరాలో పోలీస్ కవాతు నిర్వహిస్తున్న సిబ్బంది

వైరాటౌన్, కొణిజర్ల, నవంబర్ 28 : నియోజకవర్గ కేంద్రమైన వైరా, కొణిజర్ల మండలం బస్వాపురంలో అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతలు పరిరక్షించాలని కోరుతూ పోలీసులు మంగళవారం కవాతు నిర్వహించారు. ఈ కవాతులో సీఆర్‌పీఫ్, మధ్యప్రదేశ్ పోలీసులు, స్థానిక పోలీస్ సిబ్బంది కవాతులో పాల్గొన్నారు. శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా శాంతియుతంగా ఓటుహక్కును వినియోగించు కోవాలని తెలిపారు. ఈ నెల 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా సాగేందుకు ఓటర్లలో ధైర్యాన్ని పెంపొందించేందుకు పోలీసు కవాతు నిర్వహించారు. వైరా సీఐ సాగర్, ఎస్సై మేడా ప్రసాద్, సిబ్బంది, కొణిజర్ల ఎస్సై జే.శంకర్‌రావు, సీఆర్‌పీఎఫ్, కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు.



కొణిజర్ల : కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

## ముగిసిన ఎన్నికల ప్రచారం

వైరాటౌన్, నవంబర్28 : తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికల ప్రచారం మంగళవారం సాయంత్రం నాటికి ముగిసింది. గత కొన్ని రోజులుగా బైక్‌లు, సౌండ్‌సిస్టమ్‌లు హోరెత్తిన ప్రచారానికి తెర దించుకుంది. అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు వారి వారి ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. దీంతో ఈ నెల 30న జరగనున్న ఎన్నికల నేపథ్యంలో వైరా పోలీసులు భారీ బందోబస్త నిర్వహిస్తున్నారు.

# బీఆర్ఎస్ నాయకుల విస్తృత ప్రచారం




వైరా టౌన్ : 2వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న వార్డు కౌన్సిలర్, బీఆర్ఎస్ శ్రేణులు, వైరా రూరల్ : బైక్ ర్యాలీలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

కొణిజర్ల, నవంబర్ 28 : బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ గెలుపు కోరుతూ బీఆర్ఎస్ నాయకులు మంగళవారం చివరిరోజు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో గడపగడపకు తిరుగుతూ కారు గుర్తుపై ఓటు వేసి మదన్‌లాల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైరాటౌన్, నవంబర్ 28 : వైరాలోని 1,2 వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ గెలుపు కాంక్షిస్తూ మంగళవారం భారీ ప్రదర్శన, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మరికంటి డేడికుమారి, శివ, శివరామలింగేశ్వర్, వల్లెపు రాము, బత్తుల లింగారావు, బత్తుల ఫణి, వెంకటేశ్వర్లు, వేముల రవి, బుజ్జి, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.



కొణిజర్ల : తీగలబంజరలో ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీటీసీ పోట్ల కవిత, నాయకులు, కార్యకర్తలు

వైరారూరల్, నవంబర్28 : వైరా మండలం కేజీ సిరిపురం గారమంలో బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ విజయాన్ని కాంక్షిస్తూ నాయకులు, కార్యకర్తలు మంగళవారం మోటరు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి తిరిగి బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేసి మదన్‌లాల్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు కామినేని శ్రీనివాసరావు, నంబూరి కనకదుర్గ, మట్టూరి కృష్ణారావు, పరుచూరి రామారావు, శ్రీనివాసరావు, ఐనాల కనకరత్నం, వాసిరెడ్డి రవి, తన్నీరు నాగేశ్వరరావు, పుచ్చకాయల బాబు, మోరంపూడి బాబు, శెట్టిపల్లి శ్రీనివాసరావు, సత్యనారాయణ, పాటిబండ్ల శ్రీనివాసరావు, బొడ్డు రంగా, నాగేశ్వరరావు, కోడూరి క్రాంతికుమార్, తుమ్మలపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.